31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## మెటా ఫండ్ పేరిట భారీ మోసం

◆నలుగురు నిందితులు అరెస్టు




**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 12 :** కరీంనగర్ జిల్లాలో మెటా ఫండ్ అనే నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన వరాల లోకేశ్వర్ రావు అనే వ్యక్తి, మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే మూడు రెట్లు లాభం వస్తుందని ప్రజలను నమ్మబలికాడు. అతడితో చేతులు కలిపి కరీంనగర్‌కు చెందిన బూర శ్రీధర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజు ఈ మోసంలో భాగస్వాములయ్యారు. వీరంతా కలిసి 8 మంది బాధితుల నుండి సుమారు రూ.54,65,000/- (యాభై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) వసూలు చేశారు. సేకరించిన డబ్బును తమ స్థానిక శ్రీ రామ టింబర్ డిపోలో తీసుకొని, బాధితులకు నకిలీ ఐడీలను సృష్టించి మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు.ఈ ఘటనపై 2లో

### ప్రతి కేసులో

## క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి



◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 12 :** ఫిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి, కోర్టుల లో నెరస్తులకు శిక్షలు పడేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అంశంపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని అన్నారు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జిషీట్ సిద్ధం చేయడం వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమన్నారు. కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపా లు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో 2లో

## యుద్ధ ప్రాతిపదికన ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం

◆ఉపాధ్యాయ భర్తీలు చేయని టిఆర్ఎస్ ప్రభుత్వం

◆రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (భూపాలపల్లి) సెప్టెంబర్ 12 :** భూపాలపల్లి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏ ఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.శుక్రవారం మహా ముత్తారం మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవన ప్రారంబోత్సవం,మండలంలోని వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాణ్యమైన విద్యాబోధనకు డీఎస్సీ నిర్వహించి టీచర్ల నియామకం చేపట్టామని, 10 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. నా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది లేకపోవడం వల్ల నన్ను ఆంగ్లమాధ్యమంలో చదివానని, నాలాగే విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవాలని, బాలికా విద్యకు ఇబ్బంది కలగకూడదని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మన ప్రాంతానికి పెద్ద ఎత్తున కెజిబివి, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు.విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని,చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు. గ్రామంలో ఒక్కరు చదువుకున్నా ... వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని తెలిపారు.10 వతరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఈ.జి.ఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజాబాపు, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిర్మల సమ్మయ్య, డీఈఓ రాజేందర్, ఈ ఈలు, కెజిబివి ఎస్ ఓ పుష్పవతి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ క్రిప్టో కరెన్సీ కేసులో

## మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ అరెస్టు

◆వివరాలు వెల్లడించిన కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి




**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 12 :** క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజలను మోసం చేసిన ప్రధాన నిందితులలో ఒకరైన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్ర వారం అరెస్టు చేశారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, కరీం నగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే తీగలగుట్టపల్లికి చెందిన నున్సావత్ భాస్కర్ అనే వ్యక్తి సెప్టెంబర్ 11, 2025న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోతిరాంపూర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ తనకు పరిచయస్తుడని, అతను మెటా ఫండ్ క్రిప్టో అనే స్కీమ్‌లో పెట్టుబడి పెట్టమని తనను ఆశ చూపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ స్కీమ్‌లో రూ.50 లక్షలు పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని సతీష్ నమ్మ బలికాడు.సతీష్ మాటలు నమ్మి, భాస్కర్ గత (2024)సంవత్సరం జూన్ నెలలో రూ.15 లక్షలను సతీష్‌కు ఇచ్చారు.అంతేకాకుండా, మరింత మందిని ఈ పథకంలో చేరిస్తే ఎక్కువ లాభాలు వస్తాయని సతీష్ చెప్పడంతో, భాస్కర్ తన పరిచయస్తులైన మరో 17 మందిని కూడా 2లో

## క్రైస్తవ మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం

◆రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్ సెప్టెంబర్ 12 :** క్రైస్తవ మైనార్టీల అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.శుక్రవారం సికింద్రాబాద్ వైఎంసీ ఏలో ఇంటర్నేషనల్ ఇంటిగ్రే టెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్,మల్టీ పర్పస్ ప్రోగ్రామ్ సెంటర్,కొత్త ఆడి టోరియం శంఖుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌తోకలిసి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,క్రైస్తవ మైనార్టీలకు రావలసిన నిధులు, సంక్షేమ పథకాలు,పదవుల విషయంలో ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తోం దని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.గత ప్రభుత్వాలు ఈ వర్గం సమస్యలను విస్మరించినట్లు,తానుబాధ్యతలు తీసుకున్న తర్వాత వెంటనే సమస్యల పరిష్కారంకోసంచర్యలు చేపట్టినట్లు వివరించారు.మైనార్టీశ్మశాన వాటికలు, వారికి కేటాయించిన భూములపై పెండింగ్‌లో ఉన్న సమస్యలను క్లియర్ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారి చేసిన ట్లు,ఈ భూములు ఎటువంటి కబ్జాలకు గురికాకుండా ఫెన్సింగ్‌తో రక్షణ కల్పించి,అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సూచించినట్లు తెలిపారు. బడ్జెట్ కేటాయింపులో క్రైస్తవ మైనార్టీల కు సముచిత స్థానం కల్పిస్తామని ,పాస్టర్లకు,చర్చిలకు,సేవా సంస్థలకు తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్ నిధులు పెంచేవిదంగా,ప్రత్యేక వసతుల కల్పనకు చర్యలు కొనసాగు తున్నాయని 2లో

## మెటా ఫండ్ పేరిట భారీ మోసం

**మొదటి పేజీ తరువాయి...**కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన క్రమంలో, కరీంనగర్ పోలీసులు కరీంనగర్ కు చెందిన నిందితులు బూర శ్రీధర్ (55), తులసి ప్రకాష్ (56), దాసరి రమేష్ (59), మరియు దాసరి రాజు (39) లను అరెస్ట్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు తరలించారు. ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అయిన వరాల లోకేశ్వర్ రావు ఇంకా పరారీలో ఉన్నాడు. అతన్ని త్వరలో పట్టుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు తెలిపారు.సాధారణ ప్రజలు ఇటువంటి మూడు రెట్లు లాభం, ఇన్వెస్ట్మెంట్ స్కీములు, నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ వంటి మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కేసును ఛేదించి నిందితులను పట్టుకొనుటలో కృషి చేసిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఆర్ .ప్రకాష్, ఎస్సైలు తోట తిరుపతి, నేరేళ్ళ రమేష్, హెడ్ కానిస్టేబుల్ హసన్, కానిస్టేబుల్ అనిల్, ఖలీఫా లను పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## గంద్ర రంగారావు మృతిపట్ల రాష్ట్ర మంత్రి వివేక్ సంతాపం

**-కుటుంబసభ్యులకు పరామర్శ**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావుపేట వాస్తవ్యులు గంద్ర రంగారావు ఇటీవల గుండెపోటు తో మృతిచెందగా శుక్రవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కప్పరావుపేట లో మృతుని ఇంటి వద్ద కుటుంబసభ్యులను కలిసిపరామర్శించారు.గంద్ర రంగారావు మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని ఆయన మృతిపట్ల తన ప్రగాఢసంతాపం తెలిపారు.మృతుని చిత్రపటం వద్ద పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు, ఎండీ భషీర్, మృతుని కుటుంబసభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం



**చురకలు విలేకరి, కోరుట్ల సెప్టెంబర్ 12 :** కోరుట్ల పట్టణంలోని ముస్లిం మైనారిటీ విద్యార్థుల ఉన్నత విద్య కోసం కృషి చేస్తున్న ఉర్దూఘర్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ కి శాలువా కప్పి సన్మానం చేశారు.సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాలీఖ్ ఆదేశాల మేరకు, ఉపాధ్యక్షులు మాజీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, కార్యదర్శి, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఏ. వసీం, కోశాధికారి, అమానత్ బ్యాంక్ చైర్మన్ మొహమ్మద్ నజీబుద్దిన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం.ఏ. వాజిద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే మౌలానా అబ్దుల్ కరీం (ఇమామ్ వ ఖతీబ్ ఈద్గా మస్జిద్ డాగ్ బంగ్లా), తదితరులు పాల్గొన్నారు.

**ఉర్దూ మీడియం విద్యార్థుల కోసం కృషి**

ప్రస్తుతం కళాశాలలో ఉర్దూ మీడియం విభాగంలో దాదాపు 510 మంది విద్యార్థులు చదువుతున్నారు. అందులో 480 మంది బాలికలు, 30 మంది బాలురు ఉన్నారు.పదవ తరగతి పూర్తి చేసి చదువు మానేసిన పలువురికి, సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు కల్పించారు. కేవలం ఒక వారంలోనే నలుగురు విద్యార్థినులకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ ఇవ్వడం జరిగింది.ఈ సహకారానికి ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**సొసైటీ హామీ**

రాబోయే రోజుల్లో కూడా ఎవరూ చదువు మధ్యలో ఆపకుండా, అందరికీ ఉన్నత విద్య కల్పించే ప్రయత్నాలు కొనసాగుతాయని సొసైటీ నాయకులు తెలిపారు.ఉర్దూ మీడియం విద్యార్థులను ప్రోత్సహించే ప్రతి ఒక్కరికీ కూడా ఉర్దూఘర్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

# క్రైస్తవ మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి...** పేర్కొన్నారు.పేద క్రైస్తవ కుటుంబాలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, సబ్సిడీలు అందిస్తున్నామని వివరించారు .తనకు చిన్ననాటి నుంచే వైఎంసీ ఏ,తో అనుబంధం ఉందని, నారాయణగూడ మైదానంలో క్రికెట్, టేబుల్ టెన్నిస్ ఆడిన జ్ఞాపకాలను మంత్రి అడ్లూరి గుర్తుచేసుకున్నారు.విద్యార్థి దశలో సింగపూర్ పర్యటన సమయంలో అక్కడ వైఎంసీఏ లో బస చేసిన అనుభవాన్ని పంచుకున్నారు. వైఎంసీఏ ఐకమత్యానికి ప్రతీక అని, దానిని మరింత అభివృద్ధి చేయడం అందరి బాధ్యత అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న అత్యుత్తమ సంస్థల్లో వైఎంసీఏ ఒకటని, దాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తు న్న అధ్యక్షులు జయకర్ డేనియల్‌ను అభినందించారు.వైఎంసీఏ చైర్మన్‌గా సేవలందించిన మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డిని ఈ సందర్భంగా సత్కరించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, క్రైస్తవ మైనార్టీ కార్పొరే షన్ డైరెక్టర్ దీపక్ జాన్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు,మంత్రి అడ్లూరి సతీమణి శాంతికుమారి,కార్పొరేటర్ కొంతం దీపిక,సుప్రీంకోర్టు న్యాయవాది జోయ్స్, బిషప్ సింగం,లెనార్డ్ పాల్గొన్నారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...** న్యాయం సాధ్యమవుతుందన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో, నాన్ గ్రేవ్ , క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో, గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం, సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జీషీట్ ఫైల్ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, సిఐలు అనిల్ కుమార్, సురేష్, సుధాకర్, రామ్ నర్సింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్ ఐలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# నకిలీ క్రిప్టో కరెన్సీ కేసులో మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ అరెస్టు

**మొదటి పేజీ తరువాయి...**ఈ స్కీమ్‌లో చేర్చారు. ఆ 17 మంది ద్వారా గత (2024) సంవత్సరం జూన్ నెలలో సతీష్ మొత్తం 1.20 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తానికి మూడు నెలల్లో మూడిం తలు లాభాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చాడు.అయితే, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు తమ ఫిర్యాదులో తెలిపారు. సతీష్ ను అడిగినప్పుడు డబ్బులు ఇవ్వకుండా బెదిరించాడని బాధితులు ఆరోపించారు.దీనిపై కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్, రూరల్ ఎస్ఐలు నరేష్, తిరుపతి మరియు సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. సతీష్ వద్ద నుంచి ఒక ఐపాడ్, రెండు మొబైల్ ఫోన్లు, మరియు కొన్ని బ్యాంక్ అకౌంట్ వివరాలను స్వాధీనం చేసుకున్నారు.సతీష్‌ను కోర్టుకు, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. కేసును త్వరగా చేధించి నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం - పేదల కల సాకారం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 12 :** కోరుట్ల మండలం సర్వరాజుపూర్ గ్రామంలో శుక్రవారం ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకంలో భాగంగా సర్వరాజుపూర్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారు. లబ్ధిదారులు భూమి విజయ, పెంట లక్ష్మి, పెద్ది గంగు తమ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు నూతన గృహ ప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పేదలకు సొంత ఇల్లు కల ఈ సందర్భంగా మాట్లాడిన జువ్వాడి నర్సింగరావు,తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిలో ప్రధానమైనది ఇందిరమ్మ ఇల్లు పథకం అని, ఇల్లు లేని వారికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం ద్వారా సొంత ఇల్లు కలను నిజం చేస్తోందని తెలిపారు. కొత్త ఇళ్ల గృహప్రవేశం పేదల జీవితాల్లో పండుగ వాతావరణం తీసుకొచ్చిందని, వారి ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే ఇందిరమ్మ ఇల్లు విజయానికి నిదర్శనం అన్నారు. లబ్ధిదారుల కృతజ్ఞతలు గృహప్రవేశం అనంతరం లబ్ధిదారులకు జువ్వాడి నర్సింగరావు నూతన వస్త్రాలను అందజేశారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం, జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షుడు కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేశ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కర లింబాద్రి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మాజీ జడ్పీటీసీ తోట గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య, గంగారెడ్డి, గంగ మల్లయ్యతో పాటు వివిధ హోదాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు ముగింపు

**-బహుమతుల ప్రదానం**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్,12 :** కోరుట్ల పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మండల స్థాయి అండర్-14, అండర్-17 బాల, బాలికల ఖోఖో, వాలీబాల్,కబడ్డీ పోటీలు ఘనంగా ముగిశాయి.ఈ పోటీలలో మండలం లోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తిని పెంచడంతో పాటు మానసిక వికాసానికి దోహదం చేస్తాయి అని అన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల భూమయ్య, ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి అశోక్, ట్రాస్మా కోరుట్ల అధ్యక్షులు యం.ఎ భారీ, పి.ఇ.టి లు విజయ్, మహిపాల్, గీత, శ్రీకాంత్, శ్రీలత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**-ఉత్తమ ఉపాధ్యాయురాలు గంగామణికి సన్మాన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (12) :** విజ్ఞానాన్ని పంచుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్ అన్నారు. శుక్రవారం వేముల కుర్తి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల(బండమిది బడి) ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు గంగమణి ఉత్తమ ఉపాధ్యా యురాలుగా ఎంపికాయి ప్రశంసా పత్రం పొందారు. ఈమేరకు ఎర్పాటు చేసిన సన్మాణ కార్యక్రమంలో గ్రామ నాయకులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థు ల సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయురా లును శాలువలతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలకు చేసిన సేవలను గుర్తిం చారు. విద్యార్థులు అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిబ్బంది తీరును అభినందించారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి గంగారెడ్డి,బిజెపి నాయకులు మాలేపు శ్రీనివాస్,కోటగిరి వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు పుప్పాల నాగేష్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు గుమ్మల అరవింద్, అప్పని అనిల్ ,చింతం వెంకటేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి,బిఆర్ఎస్ తోడుదొంగలే

**-ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ..?**

**-షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసింది కాంగ్రెస్ పార్టీ.**

**-రాష్ట్ర కిసాన్ సెల్ జాయిన్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 12 :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అధ్యక్షతన రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ సత్యం రెడ్డి తన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...నిన్న జరిగిన బీజేపీ మీడియా సమావేశంలో యాదగిరి బాబు మాట్లాడిన మాటలన్నీ వట్టి మాటలేనని,మొదటిసారి ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ అని ప్రశ్నిం చారు. తిరిగి మరో మారు ఎన్నికల స్టంట్ గా షుగర్ ఫ్యాక్టరీ తెరపైకి తెచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అరవింద్ షుగర్ ఫ్యాక్టరీ పట్టించు కోలేదని అన్నారు. అప్పటి పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసి ఇచ్చిన మాట నిలబెట్టు కోవడానికి ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసి దానికి ఒక కమిటీని నియమించి ఏకకాలంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడానికి పది సంవత్స రాలుగా ఉన్న బకాయిలలో 175 కోట్ల బకాయిలు చెల్లించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అసలు షుగర్ ఫ్యాక్టరీ గురించి ఎటు వంటి అవగాహన లేకుండా మాట్లాడి జిల్లా అధ్యక్ష పదవికి యాదగిరి బాబును రైతులు,ప్రజల ముందు నవ్వుల పాలు కావద్దని వాకిటి సత్యం రెడ్డి హితవు పలికారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయం రైతులు మర్చిపోలేదని,రైతులపై టిఆర్ఎస్ ప్రభుత్వం మోపిన కేసులను సైతం రైతులు మర్చిపోలేదన్నారు. అంతే కాకుండా ఖచ్చితంగా నన్ను భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ నియోజకవర్గ ఎంపీగా నన్ను గెలిపిస్తే నేను షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వాన్ని ఒప్పించి తెరిపించకపోతే నా సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీని నేనే కట్టిస్తానని ఎంపి అరవింద్ చేసిన వాగ్దానం చేసిన మాట నిజం కాదా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ రెండు పార్టీలు ప్రజల్ని మోసం చేస్తేనే గుణపాఠంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మాటమీద నిలబడ్డదని దానిని ఓరువలేని తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదల్లే కార్యక్రమాల్ని మానుకోవాలని హితవు పలుకారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన,ప్రజల కొరకు పని చేస్తుందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా ప్రభుత్వం అడుగులే స్తుందని మీరెన్ని అబద్ధపు మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని రైతులెప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,సింగరపు అశోక్,శంకర్,గణేష్,కోరే రాజ్ కుమార్, శ్రీలోక్,రంజిత్, అన్వర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఘనంగా కుంకుమ పూజలు

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 12 :** 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయం,శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంటలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో భాద్రపదమాస,శుక్ల పక్షం, శుక్రవారం పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని,మాతలు అమ్మ వారికి ప్రత్యేక కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచన ములతో సత్కరించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో సుహాసినిలు లలితా సహస్రణామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాధ వితరణ చేశారు. ఈ కార్యక్రమములో పొలాస ఆలయ



ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, రమేష్ రెడ్డి, మార రాజేశం, గంగాధర్,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన, రంగ స్వప్న, లత, మానస, సుజాత, గంగమ్మ, అర్చకులు ప్రణయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 12 :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ముగ్గురికి 1,60,000 పై రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదలకు లబ్ధి చేకూర్చే అభివృద్ధి పనులు చేస్తుందని అదేవిధంగా అత్యవసర ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారికి డబ్బులు ఇవ్వడం జరుగుతుందని పేదలకు ఎంతో సహకరిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ యమ రాజయ్య బత్తుల భరత్ నాయిని సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ అంతరాయం

**-ఇబ్రహీంపట్నం ఏ ఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ విద్యుత్ ఉప కేంద్ర పరిదిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎఇ సతీష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకేంద్ర మరమ్మతు ల్లో భాగంగా శనివారం ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,విధ్యుత్ ఉపకేంధ్ర పరిదిలోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించలని ఏ ఈ కోరారు.

# కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జువ్వాడి నర్సింగారావు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 12 :** కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగరావు మెట్ పల్లి పట్టణంలో 15 వార్డులో ఇటీవల భర్తీ పూర్ గ్రామంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తాత్కాలిక ఉద్యోగి గా పని చేస్తున్న సాంబార్ హరీష్ ఎలక్ట్రిక్ పోల్ పై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పై నుండి కిందపడి కరీంనగర్లో రేణి హాస్పిటల్ లో రెండు నెలల పాటు చికిత్స చేయించుకొని అయినా నడుము కింది భాగం నుండి కాళ్లలో చలనం లేక ఉన్న సాంబారి హరీష్ ను పరామర్శించారు .అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ సాంబారి హరీష్ కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకునేలా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తక్షణమే అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని పై అధికారులతో మాట్లాడాలని అదేవిధంగా ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్తానని హరీష్ విధులు పూర్తయిన అక్కడి ఏఈ లైన్మెన్లు సీనియర్ లైన్మెన్లు తీసుకెళ్లి పని చేయించడం తప్పని దీనిని ఉన్నతాధికారులు వారిపై అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు ధ్యావన పెల్లి రాజారాం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి లింగారెడ్డి మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ సంకు ఆనందు యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ బేతు లక్ష్మణ్ గంగారం గురుడు హనుమాన్లు బేతు భాస్కర్ పలువురు పాల్గొన్నారు

# నిధుల మంజూరుకు నర్సింగరావు హామీ

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కోసం నిధుల మంజూరుకు కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం హామి ఇచ్చారు.వేములకుర్తి కాంగ్రెస్ పార్టి నాయకుల సమక్షంలో నర్సింగరావు ను కలిసి గ్రామంలో అలాయల అర్చకుల కోసం రెండు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,గ్రామ అభివృద్ధి కమిటి అధ్వర్యంలో రత్నల మడుగూ వద్ద భక్తులకోసం రేకుల షెడ్డు కోసం,సిసి రోడ్డు కోసం వినతిపత్రం సమర్పించారు.రజకసంఘ భవనం కోసం రజకులు వినతిపత్రం సమర్పించారు.



చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా అధ్వర్యంలో నిర్మాణం చేసిన చెర్చి ప్రహరిగోడకు నిధులు మంజూరు చేయాలని క్రిస్టియన్ కమ్యూనిటీ వినవించారు.ఈసందర్భంగా నర్సింగరావు మాట్లాడుతు రెండు ఇందిరమ్మ ఇళ్లు,సిఎస్ఐ చర్చి ప్రహరీ గోడకు రుపాయలు 5 లక్షల నిధులు, రజక సంఘం సంఘం భవనం కోసం రుపాయలు 5 లక్షల నిథులు, రత్నాల మడుగు వద్ద సిసి రోడ్డుకోసం రుపాయలు 5లక్షలు,రేకుల షెడ్డు నిర్మాణం కోసం రుపాయలు 5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు నర్సింగరావు ను శాలువా పూలమాలతో సన్మానించి అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అకుల లింగరెడ్డి,మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంట లింబాద్రి,బుర్రి ముత్యం, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, ఆలయాల కమిటీ చైర్మన్ నాంపల్లి వెంకటాద్రి,ఎస్కిల శ్రీనివాస్, మైలరపు నవిన్, గోల్లపెల్లి విక్రమ్, ఇల్లసారపు కళవతి,అందుగుల సుభాష్, సిలివేరి మహేష్, అక్కపెల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంగా బోర్డు ఏర్పాటు చేయండి

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, సెప్టెంబర్ 12 :** నియోజకవర్గ సాధన కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలు రెవెన్యూ డివిజన్ మండల ఏర్పాటు చేశారు ఈ సందర్భంలో మెట్ పల్లి గత చరిత్ర ఆధారంగా చేసుకుని మేము చేసిన ఉద్యమాలను పరిగణములోకి తీసుకొని ప్రభుత్వం 2017 సంవత్సరంలో మెట్ పల్లి ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగింది మరింత పరిపాలన అందించడానికి ఆగస్టు 2019 సబ్



కలెక్టర్ కార్యాలయం గా అభివృద్ధి చేశారు కానీ ప్రస్తుతం మెట్ పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం బోర్డును తొలగించి రెవెన్యూ డివిజన్ కార్యాలయంగా బోర్డును ఏర్పాటు చేశారు ఇట్టి విషయమై మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంగా బోర్డును పునర్దించి మరియు మెట్ పల్లి లో ఐఏఎస్ అధికారులను ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్ తో మెట్ పల్లి డివిజన్ ప్రజల మనో భావాలను కాపాడాలని కోరుతూ ఈరోజు మెట్ పల్లి రెవిన్యూ డివిజన్ ఏవో అధికారి విజయ లలితా కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మెట్ పల్లి నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు తోకల సత్యనారాయణ, అధ్యక్షులు గట్టయ్య, గోరుమంతుల సురేందర్, ఫోట్ట ప్రేమ్, దేశరాజ్ దేవలింగం, పుల్ల రాజా గౌడ్, గుంజేటి రాజరత్నాకర్, నీరటి రాజేందర్, అచ్చ లింగం, గంప శ్రీనివాస్, గుర్రాల విక్రమ్, సజ్జన పవన్ కుమార్, అరవింద్, పాల్గొన్నారు.

# గ్రామీణులకు అందుబాటులో సర్కార్ వైద్యం

**-పర్లపల్లిలో పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 12 :** గ్రామీణ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనం గా నిర్మించిన పల్లె దవాఖానను ఆయన ప్రారంభించించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తేవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నెలకొల్పుతోందన్నారు. ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలతోపాటు ఆరోగ్య ఉపకేంద్రాల్లోనూ పూర్తిస్థాయిలో మందులు,వైద్య పరికరాలను అందు





బాటులో ఉంచుతున్నామని ఆయన చెప్పారు. ఫలి తంగా ప్రజలు ఉచితంగా వైద్య సేవలు పొందుతు న్నా రన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించ కుండా సర్కారు దవాఖానా ల్లో వైద్య సేవలను పొందాలని ఆయన కోరారు.

**కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ**

తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, అనభేరి రాధాకిషన్ రావు, పోలు రాము, రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి,కొండల్‌రావు, బి,కొండయ్య గౌడ్, గోగూరి నర్సింహారెడ్డి, రెడ్డిగాని రాజు,రాములు యాదవ్, బండారుపెల్లి లక్ష్మణ్, కొత్త రాజిరెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, కె.సంపత్, వినోద్ కుమార్, లింగయ్య,యాదగిరి,ముత్యాల సంపత్, ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మీలాద్ ఉన్ నభీ వేడుకల ర్యాలీ, ప్రత్యేక ప్రార్థనలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 12 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్ల బొప్పాపూర్ గొల్లపెల్లి గ్రామాలలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలలో భాగంగా శుక్రవారం మీలాద్ ఉన్ నభీ వేడుకలు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు, మజీదుల లో మత గురువులు మహమ్మద్ ప్రవక్త దేవుడి ఆజ్ఞ ప్రకారం ప్రపంచ శాంతిని



ఆకాంక్షించడం జరిగిందన్నారు, కులం మతం అంటూ మానవులు జీవించ రాదని సాటి మనిషికి సహాయ సహకారాలు అందించడమే మానవ ధర్మము అని మహమ్మద్ ప్రవక్త ప్రజలకు సూచించడం జరిగిందన్నారు, మానవాళి జీవన శైలి చెడు మార్గాలను వీడి మంచి మార్గాలలో ఉండాలనే దానిపై మొహమ్మద్ ప్రవక్త రచించిన ప్రవచనాలను వినిపించారు.ఈ ర్యాలీలో జమ మసీద్ కమిటీ అధ్యక్షులు జహంగీర్, బోప్పాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇర్ఫాన్ చాంద్ పాషా, ఆర్ఎంపి వైద్యులు హైమద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, లాల్ మొహమ్మద్, లారీ హైమాద్, డీలర్ బాబా తాజుద్దీన్, జర్నలిస్ట్ మసీద్ , రఫీ, తదితరులు పాల్గొన్నారు,

# ఎన్ సి డియక్స్ నుంచి పసుపును తొలగించాలి

**-జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిని కోరిన పసుపు వ్యాపారులు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,సెప్టెంబర్ 12 :** ఎన్‌సి డిఎక్స్ ఆన్లైన్ ట్రేడింగ్ పసుపు పంట క్రయా విక్రయాలను తొలగించాలని కోరుతు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి నిశుక్రవారం నిజామాబాద్ కార్యలయం లో హింగోలి, నాందేడ్,నిజామాబాద్,మెట్ పల్లి పసుపు వ్యాపారులు కలిసి ఆన్లైన్ ట్రేడింగ్ తదితర అంశాలపై జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి విన్నవించారు.పసుపు విక్రయాలు ఎన్ సి డి యక్స్ చెప్పట్టడంతో రైతులకు, వ్యాపారులకు ధరలు రావడంలేదని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోలవని కోరారు. అంతకు ముందు చైర్మన్ గంగారెడ్డిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చ అందించారు.ఈ కార్యక్రమంలో పసుపు వ్యాపారులు జె పీ లడ్డా, జింతు, సందేపేజైన్, సుధాకర్,అరే రమేష్ ,బైరి జగన్, రాజోజు బ్రహ్మయ్య,నిజామాబాద్ ట్రేడర్ గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దంత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

**-దంత వైద్యురాలు సృజన**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ,సెప్టెంబర్ 12 :** దంత సమస్యలుంటే నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని జగిత్యాలకు చెందిన దంత వైద్యురాలు సిహెచ్.సృజన సూచించారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని ప్రగతి విజ్ఞన్ స్కూల్లో 100 మంది విద్యార్థులకు సృజన డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో డెంటిస్ట్ డాక్టర్ సృజన ఉచిత దంతవైద్యశిభిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రతిరోజు రెండు సార్లు పళ్ళుతోముకోవాలని దాంతో నోటి దూర్వాసన రాధాన్నారు.ఆరు నెలలకోసారి డెంటిస్టును సంప్రదించి, పరీక్షలు చేయించుకుని డాక్టర్ సలహాలు పాటిస్తే దంత సమస్యలనుండి దూరంకావచ్చున్నారు. కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంట్ కొలిచాల శ్రీకాంత్, హెడ్ మాస్టారు కొలిచాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు దుర్గామాత అర్ధమండల దీక్ష స్వీకరణ



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 12 :** త్రిశక్తి దేవాలయంలో ఈరోజు శరన్నవరాత్రులు పురస్కరించుకొని మాత అనుగ్రహం పొందగోరి భక్తులు దుర్గామాత అర్ధమండల దీక్ష స్వీకరణ చేసుకోవడం జరిగింది. పురోహితులు విధమౌళి శర్మ దీక్ష మాలలు వేదమంత్రాలతో వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం ఏషా వేణి గణేష్ ధ్యావనపల్లి గణేష్ దుర్గాప్రసాద్ జిందం సాయి అన్నం శివ యశ్వంత్ ఉడుత శ్రీనివాస్ పురోహితులు మనోజ్ తివారి తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేద్దాం

**-రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 12 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో సమస్త పెన్షన్దారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ గారు మాట్లాడుతూ వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు గీతా కార్మికులు చేనేత కార్మికులు రక్తహీనత బాధపడుతున్న బాధితులు మరియు కొత్తగా అర్హత ఉండి అప్లై చేసుకొని రానివారు సమస్త పెన్షన్దారులందరూ ఈనెల 15న సోమవారం రోజున జిల్లాలో ఉన్న అన్ని మండల కేంద్రాలలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు తెలంగాణ ప్రభుత్వంచేయిత పింఛన్దారులకు 4000 ఇచ్చేంతవరకు మరియు వికలాంగులకు 6000 ఇచ్చేంతవరకు అలాగే రక్తహీనతతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు ఇస్తానని మేనిఫెస్టో పెట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవై ఒక్క నెల అవుతున్న పెన్షన్లు పెంచకుండా కొత్తగా అప్లై చేసుకున్న వారికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగనే 15 తారీకు నాడు పెద్ద ఎత్తున మండల కేంద్రాల్లో వృద్ధులు వితంతువులు వికలాంగులు కదిలి వచ్చి సమస్త పెన్షన్దారులు చేయుట పెన్షన్దారులు అందరు వచ్చి విజయవంతం చేయాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శోభారాణి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అందే సామ్యూల్ మాదిగ సమస్త పెన్షన్దారులు అందరు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మానసిక ఒత్తిడిపై అవగాహన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 12 :** ప్రముఖ కవి రచయిత పెద్దింటి అశోక్ కుమార్ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రేరణ, విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై వివరించడం వివరించారు. జీవన నైపుణ్యాలు అనేవి జీవితంలోని సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, రోజువారీ జీవన కార్యకలాపాలను నిర్వహించడానికి దోహద పడుతాయి అని అన్నారు. అందుకు సహాయపడే మానసిక, సాంఘిక సామర్థ్యాలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకోవచ్చని అన్నారు. తద్వారా పలు విధాలనిర్ణయాలు తీసుకోవడం, కుటుంబ, మానవ సంబంధాలను మెరుగుపరుచుకోవడం, చదువుల పురోగతిని సాధించడం వంటి అనేక ప్రయోజనాలు వాటి ద్వారా ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని దాంతో మంచి చెడు ల విచక్షణ అలవడుతుందన్నారు. ఈ నైపుణ్యాలు వ్యక్తిగత, సామాజిక, వృత్తిపరమైన జీవితంలో విజయానికి దారి తీస్తాయని పెద్దింటి అశోక్ కుమార్ పాఠశాలలోనివిద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర చారి, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 12 :** మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య, సఖి, హబ్, నశాముక్త్ భారత్ సంయుక్తంగా విక్టరీ ఫ్యాషన్ టెక్నాలజీ ఎన్టిపిసి, జ్యోతినగర్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ అధికారి కనకరాజు బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ మొదలైనా వాటిపై అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య ఎదురైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ను సంప్రదించాలని సూచించారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతు మహిళల హక్కులు, బేటి బచావో భేటీ పడావో ముఖ్య ఉద్దేశం, అంగన్వాడీ సేవలు, మహిళల కోసం పనిచేసే సఖి (181)సెంటర్ సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, లింగ వివక్షత, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి సోషల్ వర్కర్ శ్రీనివాస్ మరియు కౌన్సిలర్ సంతోష్ మాట్లాడుతు సమతుల్య ఆహారం తీసుకోవడం వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విక్టరీ ఇన్స్టిట్యూట్ యజమానులు శ్రీమతి. వరలక్ష్మి, అధ్యాపకులు శ్రీమతి శ్రీజ, అనూష మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు.. తప్పిన ప్రాణాపాయం

**చురకలు విలేఖరి వీణవంక, సెప్టెంబర్ 12 :** వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్ళు కూలగా.. తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటన మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల లక్ష్మి-శంకరయ్య దంపతులు పాత ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా నానాయి. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇంటి పై కప్పుతో పాటు సగానికి పైగా ఇళ్ళు కూలిపోయింది. ఆ సమయంలో వృద్ధ దంపతులు లక్ష్మీ-శంకరయ్య ఇంట్లోనే ఉండగా రాత్రి 10 గంటల సమయంలో ఇంటి పైభాగం కూలుతున్నట్లు శబ్దం వినిపించగా వెంటనే బయటకు పరుగులు తీశారు. బయటకు వెళ్ళగానే ఇళ్ళు కూలిపోయిందని కొంచమైతే ప్రాణాలు పోయేవని, ఇళ్ళుకట్టుకునే స్థోమత లేక పాత ఇంట్లోనే ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు స్పందించి న్యాయం చేయాలని వృద్ధ దంపతులు కోరుతున్నారు.



చింతల లక్ష్మీ-శంకరయ్య

# నిక్షయ్ పోషణ్ యోజన కార్యక్రమం కింద న్యూట్రిషనల్ సపోర్ట్ కిట్టు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 12 :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ అఫీజ మేడం ఆధ్వర్యంలో నిక్షయ్ పోషణ్ యోజన కార్యక్రమం కింద న్యూట్రిషనల్ సపోర్ట్ కిట్టు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ పి ఓ డాక్టర్ అంజలినా పిఓ ఎన్విబిడిసిపి డాక్టర్ అనిత వైద్య సిబ్బంది సబ్ సెంటర్ తంగళ్ళపల్లి జ్యోతి ప్రమీల సబ్ సెంటర్ చంద్రంపేట్ అనిత శ్రావణి సబ్ సెంటర్ పెద్దూరు రమాదేవి మమత గంగాదేవి కే సంతోష ఎంపీహెచ్ఎస్కె ప్రమీల హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్ ఎంఎల్ హెచ్పి డాక్టర్ లక్ష్మీప్రసన్న ఆరిఫ్‌లు పాల్గొన్నారు.

# 13న హుజురాబాద్ కోర్టులో లోక్ అదాలత్

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 12 :** హుజురాబాద్ పట్టణంలోని సబ్ కోర్టులో ఈనెల 13న లోక్ అదాలత్ జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి పి.బి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. చిన్న క్రిమినల్ సివిల్ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇందులో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వివిధ రకాల కేసుల్లో చాలా రోజుల నుండి కోర్టు చుట్టు తిరుగుతున్న వారు తమ సమస్యలు రాజీ పద్ధతిలో సత్వరమే పరిష్కరించుకునేందుకే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తద్వారా కక్షిదారులకు ఊరట కలగడంతో పాటు కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. కచ్చిదారులు కేసుల విషయమై పంతాలు పట్టింపులకు వెళ్ళరాదని, సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకుంటే భవిష్యత్తులో సుహృద్భావ వాతావరణం ఉంటుందన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 12 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బూర శ్రీనివాస్ అనారోగ్యం తో బాదపడుతూ ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం ఈ విషయాన్ని ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి ద్రుష్టి కి తీసుకెళ్లగా వారు 10వేల రూ..ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట బూర పోశెట్టి బూర శ్రీనివాస్ నామని విజెందర్ ఉన్నారు.

# ప్రజల సౌకర్యార్థం వీధిదీపాల ఏర్పాటు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 12 :** ప్రజల సౌకర్యాలతో వీధిదీపాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్చార్జి ఎం పి ఓ అల్వాల మారుతి తెలిపారు. ప్రజల కోరిక మేరకు కొన్నిచోట్ల విద్యుత్ లైట్లు లేకపోవడంతో తమ దృష్టికి ప్రజలు తీసుకురావడంతో వెంటనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే దోమల నివారణకు గాను సిద్ది పల్లెలో ఫాగింగ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల్లో దోమల నివారణకు సాగించడం జరుగుతుందని అలాగే మూడుకి కాల్వలో నీరు నిల్వ లేకుండా గ్రామపంచాయతీ సిబ్బంది చూడాలని ఆయన అన్నారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ సద్వినియోగం చేసుకోండి

**-ఆర్.జి-3 సేవా అధ్యక్షురాలు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 12 :** సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సులలో నిరుద్యోగ మహిళలకు ఇస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.అలివేణి సుధాకరరావు అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సెంటినరీకాలనీ, రత్నా పూర్,ఆదివారం పేట,లాధ్నాపూర్ గ్రామాలలో నిర్వహించినటువంటి టైలరింగ్,మగ్గం వర్క్స్,ఫ్యాషన్ డిజైనింగ్,బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శు క్రవారం స్థానిక కమ్యూనిటీ హాల్ నందు 183 మంది శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. రాత పరీక్ష కు హాజరైన అభ్యర్థులకు ప్రశ్న పత్రాలను అందజేసి ప్రారంభించారు.తదుపరి పరీక్షలను రామగుండం-3 సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి- సుధాకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ విభాగాలలో నిర్వహించిన ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హాజరైన వారు శిక్షణకే పరిమితం కాకుండా రోజూ సాధన చేసి ప్రస్తుతం ఉన్న మార్కెట్ లో పోటీ పడే విధంగా మరింత నైపుణ్యాన్ని సంపాదించాల న్నారు. అంతేకాకుండా కొంతమంది ఒక యూనిట్‌గా ఏర్పడి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తయారుచేసి ఆర్థికంగా బలపడాల న్నారు.భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు పరిసర గ్రామాల నిరుద్యోగ యువత కోసం ఎన్నో నైపుణాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, హైదరాబాద్ విభాగం సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ డి.ఎస్.శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతినిధి రాజశేఖర్, సేవా కార్యదర్శి ఆర్.ఉమదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ తో పాటు పర్సనల్ విభాగం సిబ్బంది, సేవా సభ్యులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ దసరా ఘనంగా నిర్వహించాలి

**-వర్షాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి,నష్టం అంచనా వేయాలి**

**-హుజురాబాద్‌లో కోతుల నివారణకు చర్యలు చేపట్టాలి**

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు నిష్పక్షపాతంగా చేయాలి**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 12 :** రాబోయే సద్దుల బతుకమ్మ,దసరా ఉత్సవాలను హుజురాబాద్లో ఘనంగా నిర్వహిం చాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హుజురాబాద్ లోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఆడపడుచులకు పెద్ద పండుగ అయిన సద్దుల బతుకమ్మను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు దగ్గర ఉండి పనులను పర్యవేక్షించి ఘనంగా జరిగేలా చూడాలని అన్నారు.బతుకమ్మ నిర్వహించే చోట మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. కనివిని ఎరగని రీతిలో దసరా పండుగ నిర్వహించాలని అన్నారు. అలాగే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిం చాలని,అర్హులైన వారందరికీ నిష్పక్ష పాతంగా కేటాయింపులు జరగాలని అన్నారు.హుజురాబాద్‌లో విపరీతంగా కోతుల బెడద ఉందని,గతంలో కోతుల వల్ల చాలామంది ఇబ్బందికి గురైన సంఘటనలతో పాటు ఒక వ్యక్తి మరణించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు.కోతుల బెడదను నివారించేం దుకు వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు.గురువారం రాత్రి కురిసిన వర్షాలతో జరిగిన విపత్తులో ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను సూచించారు.వర్షాల వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్న కుటుంబాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు.హుజరాబాద్ లో తిరిగి వర్షాలు పడే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎలాంటి ప్రకృతి విపత్తునైనా ఎదుర్కొనేలా ఉండాలని, లోతట్టు ప్రాంతాలలో అధికారులు నిత్యం పర్యవేక్షణ జరపాలని అన్నారు. వర్షాలపై ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి హాని కలవకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల దేనని అన్నారు.ఈ సమీక్షా సమావేశం లో మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణాత్మక సమావేశం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 12 :** సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియూసి) ప్రతినిధులతో గురువారం జి.ఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా ఓసిపి-1లో ఇ.పి ఫిట్టర్స్, ఎలక్ట్రిషన్ ఖాళీ లను భర్తీ చేయడం, ఓ.సి.పి-1,ఓ.సి.పి-2 లో గ్రేడర్స్ సమస్యను తీర్చాలని, సి హెచ్ పి సైలో 1వ గేట్ వే బ్రిడ్జి నుండి 2వ గేట్ వరకు ప్రహరీ గోడ నిర్మించడం, సెంటినరీ కాలనీ క్వార్టర్స్ మరమ్మతులు చేయడం, జి.టి హాస్టల్ లో మూడు రూములు ఉద్యోగుల కుటుంబాలకు కేటాయించడం, రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం లో వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయడం, పంచ్ ఎంట్రీ త్రీ సిమ్ వరకు త్రాగు నీరు అందించడం, ఓసిపి-2 ఉపరితల గని లో నూతన విశ్రాంతి గది, ల్యాంప్ రూమ్ ను నిర్మించడం అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.ఎం.మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రామ్ చందర్, డి.తిరుపతి రావు, రాఘువ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, జె.రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజిఎం బి.రాజేంద్రకుమార్, అధికారులు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్, విక్రమ్, సునీల్ ప్రసాద్, మేఘన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న ఉచిత వైద్య శిబిరం

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 12 :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా పక్ష మండల కార్యశాల నిర్వహించారు.సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించి ఆరోజు నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ వైద్య శిబిరానికి మండలంలోని ప్రజలు అన్ని రకాల వైద్యం అందించునున్నారు. మండల ప్రజలు సద్వియోగం చేసుకోవాలని కోరారు.స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సత్తా చాటాలి. సేవా పక్షం జిల్లా కన్వీనర్ ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, పుప్పాల రఘు ,ముత్యాల రవీందర్, మరుమళ్ళ కొమురయ్య ఆడిచర్ల రాజు మడికొండ వెంకటేష్, లింగ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజేందర్ రెడ్డి, ఉడుత కుమార్ ,ఎల్లగౌడ్, వెంకటేశ్వర్లు,రాజు,నాగరాజు అమృత ప్రభాకర్, పర్లపల్లి స్వామి పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 12 :** సింగరేణి సంస్థ ఆర్జీ త్రి ఏరియా లోనీ ఓసిపీ టు లో పనిచేస్తున్న విరగొని సంతోష్ కూతురు వర్షిణి పుట్టిన రోజు సందర్భంగా ముచ్చుపేట గ్రామనికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పిల్లలకు సహాయం చేయడం నేర్పడం అంటే, మానవత్వానికి విత్తనం నాటడామే కాబట్టి ప్రస్తుత సమాజంలో పిల్లలను సేవ కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని తెలిపారు.అలాగే చేసేది చిన్న సహాయం అయినప్పటికీ పేద కుటుంబానికి చాలా పెద్ద సహాయంగా ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి,మండ సురేష్,అంబటి చిరంజీవి, గాందీ శ్రీనివాస్,శ్రీకాంత్ రావు సతీష్, ప్రదీప్, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రజా సంఘాల నేతల పరామర్శ



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 12 :** ప్రజా సంఘాల నాయకురాలు ఈదులకంటి రమాదేవి భర్త ఈదులకంటి నరేందర్ రెడ్డి ఇటీవలే అనారోగ్య కారణంగా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రైతు ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం సైదాపూర్ మండలంలోని రాయికల్ లోని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. నరేందర్ రెడ్డి మృతికి ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నరేందర్ రెడ్డి భార్య రమాదేవి, కుమార్తె, తండ్రిని ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నరేందర్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సోమ్యుడిగా ఉండేవారని స్వగ్రామమైన రాయికల్ గ్రామ ప్రజల్లో విశేష ఆదరాభిమానాలు పొందారని నరేందర్ రెడ్డి మరణం బాధాకరం అని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర రైతు మిత్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు గూడూరి స్వామి రెడ్డి, చందుపట్ల నర్సింహారెడ్డి, నాయకులు ముచ్చాసమ్మిరెడ్డి, కొన్ని సమ్మిరెడ్డి అన్నారు. నరేందర్ రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

# పంచాయతీ భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 12 :** పంచాయతీ భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో గ్రామ పంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్లు, పాఠశాలల్లో గల కిచెన్ షెడ్, సౌచాల యాల నిర్మణాలపై జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్, ఎంపిడివోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ, భవిత సెంటర్ గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, సౌచలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షిం చాలని ఆదేశించారు. నూర్కొట్ చేసిన పనులను త్వరగా ప్రారంభించాలని, పనులు ప్రారంభించిన భవనాలను త్వరగా పూర్తిచేసే విధంగా ఒప్పంద నిర్వాహకులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాలను గుర్తించివాటి స్థానంలో నూతనంగా మంజూరైనా అంగన్వాడీ కేంద్ర భవనాల పనులు ప్రారంభించాలని కోరారు. స్థల సేకరణలో సమస్యలుంటే తెలియజేయాలన్నారు. పాఠశాల శాఖాలయాల నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని, ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఏదైనా ప్రజల సమస్యలుంటే గ్రామ సభలో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, ఈపిజర్వో లక్ష్మణ్ రావు, ఎంపిడివోలు, సంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్లో వర్ష బీభత్సం

**-రెండుగంటలు దంచికొట్టిన వర్షం**
**-రెండుగంటల్లో 22 సెంటీమీటర్ల వర్షం**
**-జలమయమైన హుజురాబాద్**
**-వరదప్రాంతాల్లో ఎమ్మెల్యే కౌశిక్, ప్రణవ్ సందర్శన**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్, సెప్టెంబర్ 12 :** హుజురాబాద్ పట్టణంలో ఉప్పెనలా వచ్చిన వర్షం జనాన్ని అతలాకుతలం చేసింది. గురువారం రాత్రి ఏడు గంటల నుండి సుమారు రెండుగంటల పాటు 22 సెంటీమీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షానికి కాలనీలన్నీ జలమయమ య్యాయి. ఎక్కడ చుసిన వరద ఏరులై ప్రవహించింది. మామిండ్లవాడ, కాకతీయ కాలనీ,బుడిగ జంగాల కాలనీలో ఇళ్లల్లోకి నీరు చేరింది. ఒక్కసారిగా సునామీని తలపించిన వర్షం కురవడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. కొన్నిచోట్ల వాహనాలు నీటిలో ఎం మునిగి పోయాయి. మరికొన్ని చోట్ల ఇళ్లల్లోని వస్తువులు తడిచిపోయాయి. దీంతో ప్రజలు నిద్రకూడా పోలేని పరిస్థితి ఏర్పడింది. ఆయా కాలనీల్లో ప్రజలు జాగారం చేసారు.

**కౌశిక్, ప్రణవ్ సందర్శన**

హుజురాబాద్ లో భారీ వర్షానికి జలమయమై కాలనీలను శుక్రవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ వేర్వేరుగా పరిశీలిం చారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని, బాధితులకు నష్ట పరిహారం అందజే యాలని కోరారు. వారివెంట బి ఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

**స్పందించిన అధికార యంత్రాంగం**
**మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎసిపి మాధవి ఆధ్వర్యంలో సహాయక చర్యలు**

హుజురాబాద్ లో వరద సహాయక చర్యలు అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసారు. మున్సిపల్ ట్రాక్టర్లను, జేసీబీని పంపించి వరద వెళ్లే మార్గాలు క్లియర్ చేయించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎక్కడ ఇబ్బందులు ఎదురుకాకుండా చూసారు. స్థానిక ఎసిపి మాధవి వరద ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితి సమీక్షించారు. శు క్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ వరద ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఐతే ఇటీవల వందరోజుల కార్యక్రమం కింద ఎం మున్సిపల్ పరిధిలో చేపట్టిన పనులు వరదలు ఎక్కువ కాకుండా నివారిం చాయి. పలుచోట్ల ఉన్న పెద్ద డ్రైనేజీలను మున్సిపల్ శుభ్రం చేసినందున నీరు మరింత పెద్ద ఎత్తున రాకుండా అడ్డుకట్ట పడినట్లయింది. హుజురాబాద్ వరదల పరంగా సురక్షిత ప్రాంతం అన్నది మరోసారి నిరూపణ అయిందని పలువురు వ్యాఖ్యానించారు. అధికార యంత్రంగం స్పందించిన తీరును పలువురు ప్రశంసిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కె సమ్మయ్య, సూపర్వైజర్ రాజు, సిబ్బంది స్పందించి వరదనీరు పోయేందుకు చేసిన కృషిని పలువురు ప్రశంసించారు. అలాగే.. బి ఆర్ ఎస్ యువనేతలు అజ్మతుల్లాఖాన్, ఇమ్రాన్ తదితరులు రాత్రంతా మెలకువతో ఉంది మామిండ్లవాడలో ప్రజలను అప్రమత్తం చేసి ప్రజలకు హాని జరగకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే వరదనీటిని బయటికి పంపే ప్రయత్నం చేసారు. మున్సిపల్, పోలీసు అధికారులు సిబ్బందితో పాటు ప్రజలను వరద నుండి కాపాడేందుకు కృషి చేసిన వారిని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ అభినందించారు.

## బాల్యవివాహాల నిర్ములనకు కృషి చేయాలి




**చురకలు విలేకరి, జగిత్యాల,సెప్టెంబర్ 12 :** బాల్యవివాహల నిర్ములనకు కృషి చేయాలని చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ భూమేష్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు మసీదుల వద్ద బాల్య వివాహలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్ములనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లత, బహరి, శ్యామల, మధు, మసీదు కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి తహసీల్దార్పై కేసు నమోదు

**-రిమాండ్కు తరలింపు**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 12 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న రవీందర్పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల పట్టణ ఇన్స్ పెక్టర్ కరుణాకర్ తెలిపారు. తహసీల్దార్ రవీందర్ తోటి మహిళ ఉద్యోగిపై అసభ్యంగా ప్రవర్తించడంతో బాధిత మహిళ ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తహసీల్దార్ రవీందర్ మహిళ ఉద్యోగికి వాట్సాప్ లో అసభ్యకరంగా మెసేజ్లు చేయడం, కాల్స్ చేసి వేధించడంతో పాటు మరో తహసీల్దార్ తో కలిసి రాజీ కుదుర్చుకునే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు తహసీల్దార్ రవీందర్ పై కేసు నమోదు చేసి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

## అనారోగ్య కారణంతో యువకుడు ఆత్మహత్య



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, సెప్టెంబర్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ కు చెందిన సంగ శరత్ కుమార్ (23) అనే యువకుడు శుక్ర వారంమధ్యాహ్నం ఇంట్లో ఎవరులేని సమయంలో రేకుల పైపుకు చీరతో ఉరిసుకొని మృతిచేండినట్లు వెల్గటూర్ ఎస్సై ఆర్, ఉమాసాగర్ తెలిపారు. మృతుడు డిగ్రీ మధ్యలో మానేసి సంవత్సరం క్రితం హార్వెస్టర్ కొనుగోలు చేసి నడుపుకుంటు జీవిస్తున్నాడని, గత కొంత కాలంగా శరత్ కుమా ర్ ఛాతి నొప్పితోబాధపడుతూ ఉండేవాడని,పలుమార్లు ఆసు పత్రికి వెళ్లి మందులువాడినా తగ్గకపోవడంతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పమృతుని తల్లి సంగ రాజేశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని పంచానామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

## పిఎస్ఆర్ను కలిసిన బజరంగ్ దళ్ యూత్



**చురకలు విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన భజరంగ్ దళ్ యూత్ సభ్యులుజక్కుల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలోశుక్రవారం మాజీ ఎంపీపీ పొనుగోటీ శ్రీనివాసరావు ను కప్పరావుపేట లో మర్యాద పూర్వకంగా కలిసి, పైడిపల్లి గ్రామంలో నిర్వహించే దసరా, దుర్గా నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలనిఆహ్వానించా రు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**- కరీంనగర్లో రెండు చోట్ల నిర్వహణ**
**- 200 యూనిట్ల రక్తం సేకరణ**
**- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన యువత**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్12 :** ప్రవక్త మహ్మద్ జన్మదిన మాసోత్సవాల సందర్భంగా జమాతే ఇస్లామి హింద్(జేఐహెచ్), రుమాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ సౌజన్యంతో నగరంలోని తెలంగాణ చౌక్, నాకా చౌరస్తాలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తెలంగాణ చౌక్ రక్తదాన శిబిరాన్ని వన్ టౌన్ సీఐ రాంచందర్ రావు ప్రారంభించగా, మాజీ కార్పొరేటర్లు ఫేరోజ్, రమణ రావు, జేఐహెచ్ మంకమ్మతోట ప్రెసిండెంట్ ఎండీ ఖైరుద్దీన్, సాజిద్ ఖాన్, సీనియర్ జర్నలిస్టు నిసార్ అహ్మద్, మౌలానా షోహెబ్ లతీఫీ, షాద్, జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్, మొహ్మద్ అబరారుద్దీన్, ఎండీ జకరీయ, అజీజ్ మహ్మద్, అమ్మార్ లతీఫీ తదితరులు పాల్గొన్నారు. నాకా చౌరస్తాలో త్రీటౌన్ సీఐ జాన్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సేవ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ఒకరి రక్తదానంతో ఒకరి ప్రాణం కాపాడవచ్చని పేర్కొన్నారు. రక్తదానం మహాదానం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్, మాజీ కార్పొరేటర్ అలీ బాబా, రజ్వి చమన్ ప్రెసిడెంట్ ఎండీ రఫీఖ్, కారా?నగడ్డ ప్రెసిడెంట్ ముజమ్మిల్ ఇర్ఫాన్, రుమాన్ హాస్పిటల్ డైరెక్టర్ అజరుద్దీన్ ఖాన్, నయీం, కరీం తదితరులు పాల్గొన్నారు. రెండు చోట్ల నిర్వహించిన శిబిరాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఆయా శిబిరాల నుంచి మొత్తం 150 యూనిట్ల రక్తం సేకరించినట్టు మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ వారు తెలిపారు. ఈ శిబిరాల్లో కులమతాలకు అతీతంగా చాలా మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసెడింట్ సోహెబ్ అహ్మద్ ఖాన్ అభినందనలు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 12 :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు అన్నారు.గ్రామ పంచాయతీ,అంగన్వాడీ భవనాల నిర్మాణాలల్లో నాణ్యత పాటించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.శుక్ర వారం మహా ముత్తారం మండలం బోర్లగూడెంలో 20 లక్షలతో నిర్మించ నున్న గ్రామ పంచాయతీ, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత నిస్తూ, అంగన్ వాడి కేంద్రాలు, పంచాయతీ భవనాలు వంటి ప్రజా సదుపాయాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా మురుగు కాల్వలు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు.పేదల జీవితాల్లో మార్పుకు కృషి చేస్తున్నామని ఆ క్రమంలోనే రేషన్ కార్డులు, పేదలకు, సన్న బియ్యం,200లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్తు, 500లకే సబ్సిడీపై సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజా బాపు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిర్మల సమ్మయ్య,పి ఆర్ ఈఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 12 :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వరికి ప్రత్యామ్నాయంగా చెరుకు సాగు చేస్తున్నారని, చెరుకు పంట రైతులకు లాభసాటిగా ఉంటుందని, షుగర్ ఫ్యాక్టరీ నిర్వహణలో అలసత్వంతో టిడిపి ప్రభుత్వ హాయంలో 51 శాతం వాటాను ప్రైవేట్ పరం చేస్తే, బిఆర్ఎస్ పాలనలో షుగర్ ఫ్యాక్టరీయే మూత పడిందన్నారు. టిపిసిసి చీఫ్ గా పాదయాత్ర చేస్తున్న క్రమంలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే షుగర్ ఫ్యాక్టరీలను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చారని, రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో ఓ కమిటిని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీఎం కేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కల సూచనల మేరకు బ్యాంకుల్లో తనఖా పెట్టిన ఆస్తులను విడిపించడానికి రూ.176కోట్లను ప్రభుత్వం చెల్లించి ఆస్తులను స్వాధీనం చేసుకున్నానున్నారు. షుగర్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు షుగర్ ఫ్యాక్టరీలను పునః ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు, బండ శంకర్, జున్ను రాజేందర్, గాజెంగి నందయ్య, కల్లెపెల్లి దుర్గయ్య, రాధాకిషన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ రెండు మద్యం దుకాణాలతో.. ప్రజలకు నరకమే..

**-మద్యం దుకాణాలు.. రద్దు చేయండి**
**-ఆబ్కారీ, పోలీసు అధికారులకు ప్రజల విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్, సెప్టెంబర్ 12 :** హుజురాబాద్ పట్టణం నడి బొడ్డున డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా రెండు మద్యం దుకాణాలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రజలు రెండు మద్యం దుకాణాలతో ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. రోడ్ల పై నే మద్యం సేవించడం,రోడ్డుపై, దుకాణాల షెట్టర్ల ముందు మూత్ర విసర్జన చేయ డం పరిపాటిగా మారింది. నిబంధనల కు విరుద్ధంగా బహిరంగంగా మద్యం ప్రియులు నడిరోడ్డుపై, నివాసిత ప్రాంతాల్లో మద్యం సేవిస్తున్నప్పటికీ.. ఎక్సైజ్ ఇతర అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాపారావు బొంద పక్కనే ఈ రెండు మద్యం దుకాణాలున్నాయి.రోడ్డుపై మధ్యాహ్నం కూడా మహిళలు, పిల్లలు నడిచి వెళ్లని దుస్థితి నెలకొంది. సాయంత్రం 6 నుండి రాత్రి 10 వరకు మాత్రం ప్రజలు, మహిళలు, పిల్లలు, వ్యాపారులు ప్రత్యక్షంగా నరకం చూస్తున్నారు. పేరుకే పర్మిట్ రూమ్ కానీ రోడ్డుపైనే బహిరంగంగా మద్యం సేవించడం, గతంలో ఎన్నోసార్లు సంబంధిత శాఖల అధికారులకు మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య ఆధ్వర్యంలో ప్రజలు వినతి పత్రం ఇచ్చారు. కానీ దీనిపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.ఐతే..పర్మిట్ రూముల నిర్వహణ దరిద్రంగా ఉంది.ఆ రూము లు చెత్త కుప్పలుగా ఉన్నాయి. పంది లు, కుక్కలు కూడా ఉందని దుస్థితి కనిపిస్తోంది.రోడ్డుపై ఉన్న డబ్బాల్లో బెల్ట్ షాప్ మాదిరిగా మద్యం విక్రయాలు చేస్తున్నారు.షాపులకు అనుకుని నివాసిత ప్రాంతం ఉంది. సాయంత్రం అయితే షెట్టర్లు, ఇళ్ల తలుపులు వేసుకుని బిక్కు బిక్కు మంటూ జీవనం గడిపే పరిస్థితి దాపురించింది. మద్యం తాగిన తర్వాత నివాసాల్లో షాపు ల ముందు తాగి వంతులు చేసుకోవడం, రాత్రిళ్ళు షాపుల ముందు పడుకున్న దాఖలాలు ఉన్నాయి, షాపు ల ముందు ప్లాస్టిక్ గ్లాసులు పడేయడం ,సీసాలు వేయడం ద్వారా ఆ సమీపంలో ఉన్న యజమాను లు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. పట్టణంలో నడి కూడలిలో సుందరంగా ఉండాల్సిన రోడ్డుపై సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులతో ఓ చెత్త కుప్పగా ఆ ప్రాంతమంతా ప్రతినిత్యం కనిపిస్తోంది. ఇప్పటికైనా అంబేద్కర్ కూడలికి సమీపాన పాపారావు బొంద పక్కనున్న బ్రాందీ షాపులను పట్టణ ఇండ్ల కూడలి నుండి తొలగించి, చుట్టు ప్రక్కన ఉన్న కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**దుకాణాలు అడ్డుకుంటాం..**

**ఆ మద్యం దుకాణాలకు టెండర్లు వేయొద్దు**

త్వరలోనే మద్యం షాపుల పరిమితి ముగిసి కొత్తషాపులు వస్తునందున హుజురాబాద్ పట్టణంలో.. జనావాసం లో.. పాపారావు బొంద పక్కన ఉన్న మద్యం దుకాణాలకు వ్యాపారాలు ఈ సారి టెండర్లు వేయొద్దని ప్రజలు డి మాండ్ చేస్తున్నారు.ఇంటి యజమాను లు కూడా మద్యం దుకాణాలకు, పర్మిట్ రూములకు అద్దెకు ఇవ్వవద్దని కాలనీ వాసులు కోరుతున్నారు. గతంలో కూడా మద్యం షాపులకు అనుమతులు ఇవ్వొద్దని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశామని, ఇప్పుడు కూడా దరఖాస్తులు ప్రజలతో కలసి సంబంధిత అధికారు లకు ఇస్తామని 26 వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య తెలిపారు. కోర్టులో కూడా పిల్ వేయనున్నట్లు కాలనీ వారు తెలిపారు.ఒకవేళ అనుమతులు ఇస్తే.. ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

**-అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలి**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-తంగళ్ళపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 12 :** సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు రిజిస్టర్, అన్ని వార్డులు, మందుల గదిలో పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్

# గెలుపే లక్షంగా కృషిచేయాలి



**-ఎండపల్లి మండల నాయకులకు మాజీ మంత్రి కొప్పుల దిశా నిర్దేశం**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 12 :** రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల బిఆర్ఎస్ నాయకులతో శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కరీం నగర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశంఏర్పాటుచేసి,గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి,స్థానిక ఎన్నికలను ధీటుగా ఎదుర్కొనే విషయాలపై సమీక్షించడం తో పాటు దిశానిర్దేశంచేశారు. స్థానిక ఎన్నికల్లో నాయకులు కలిసి కట్టుగాపనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులు విజయంసాధించేలా కృషిచేయాలని కొప్పుల స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం రాక ముందు తెలంగాణ వలసలు, కరువు ఉండేదని,కెసిఆర్ సీఎం అయిన తర్వాత సంక్షేమ పథకా లనుఅన్నివర్గాలకుఅందించారని,గత ఎన్నికల్లో రైతులకు రుణ మాఫీ, రైతు బంధు పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని,కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయిందని, లక్షల కోట్ల అవినీతి, ఆరోపణలు చేస్తుంద ని,శత్రువు పదే పదే అబద్ధాలు చెబుతుంటే, దానిని ప్రశ్నించక పోతే అదే నిజం అవుతుం దని హెచ్చరించారు.ఎల్ అండ్ టి కంపెనీ 5 సంవత్సరాల వారంటీ ఉంది రిపేర్ చేస్తాం అని చెప్పినా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు.అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావు 13 మంది మంత్రులకు కాళేశ్వరం ప్రాజెక్టు మీద వివరం గా సమాధానం చెప్పినాపట్టించు కోవడం లేదని,ఓవైసీ అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రెండు పిల్లర్లు దెబ్బతిని 20 నెలల గడుస్తున్నా రిపేర్ ఎందుకు చేయలేదని,అడి గితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర సమా ధానం లేదని మాజీ మంత్రి కొప్పుల విమర్శించారు.కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పు లకు ఆస్తులనుకూడాచూపించా రన్నారు.రానున్న స్థానిక ఎన్నిక ల్లో గ్రామ స్థాయిలో బిఆర్ఎస్ కార్యకర్తలు చురుకుగా పనిచే యాలని, ప్రజలకు దగ్గరికి వెళ్ళి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లెల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాల్సి న అవసరం ఉందని, దానితో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అమలు కాని హామీలను ప్రజలకు వివరించాలని కొప్పుల సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మన్ రావు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.